తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల

ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్

మహబూబాబాద్

శనివారం

16 ఆగస్టు 2025

పేజీలు : 08




# త్యాగ ఫలాలు అందరికీ అందేలా ప్రజా ప్రభుత్వం కృషి





- యువత, మహిళల సంక్షేమమే ధ్యేయం
- ఇందిరమ్మ పథకాలతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఓరుగల్లులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 15 (జనం సాక్షి):** భారతదేశ స్వాతంత్ర ఫలాలు సిద్ధించాయంటే ఎందరో త్యాగమూర్తులైన వీరుల త్యాగ ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఫలాలు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి, లక్ష్యాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతున్నదని, దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీ తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు సిద్ధం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్- 2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అదే విధంగా 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న ఈ వరంగల్ నగరాన్ని రాజధాని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. ఇందుకోసం గతంలో ఎన్నడూ లేని విధంగా నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఐదు వేల కోట్లు కేటాయించింది. 2040 వరకు జనాభా పెరుగుదలకు అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను తీసుకువచ్చామని అన్నారు. వరంగల్ ప్రజల ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్టు కల త్వరలో సాకారం కాబోతుంది. విమానాశ్రయ భూసేకరణకు ప్రభుత్వం 205 కోట్ల రూపాయిలను విడుదల చేసింది. ఈ విమానాశ్రయం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు ప్రయోజనం కలగనుంది. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి మిగతా 6లో..

## ఆర్టీసీ బస్సు, లారీ ఢీ

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి






**రాయపర్తి,ఆగస్టు 15 (జనంసాక్షి):** ఆర్టీసీ బస్సు లారీ ఎదురు ఎదురుగా ఢీకొట్టిన సంఘటన మండలంలోని మైలారం గ్రామం శివారులో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై వరంగల్ వైపు వెళ్తున్న లారీ,ఆర్టీసీ బస్సు ను ఢీ కోనడంతో లారీ డ్రైవర్ తో పాటు,బస్సులో ప్రయాణం చేస్తున్న పలువురికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్సా కోసం బాధితులను ఎంజిఎం హాస్పిటల్ కి తరలించారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్,వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెం డెంట్‌లతో ఫోన్‌లో మాట్లాడి గాయపడిన వారికి అత్యవసర వైద్య సదుపాయాలు అందించాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రజల ప్రాణాలు అత్యంత ప్రాధాన్యమని,ఎక్కడ ప్రమాదం జరిగినా,ఎప్పుడు జరిగినా,తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు సహాయం చేయడం ప్రజా ప్రతినిధుల కర్తవ్యమని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని అని తెలిపారు. ఈ ఘటనతో మొరిపిరాల క్రాస్ పరిసర ప్రాంతం కొంతసేపు రవాణా అంతరాయం ఎదుర్కొంది. అనంతరం పోలీసులు వాహనాలను తొలగించి,రవాణా వ్యవస్థను పునరుద్ధరించారు.

# సంక్షోభం నుండి సంక్షేమం వైపు పయనిస్తున్న తెలంగాణ

- తెలంగాణ వికసించేందుకు సీఎం రేవంత్ రెడ్డి విశేష కృషి..
- రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..
- రాష్ట్ర ట్రై కార్ ఛైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజలు ఇచ్చిన శక్తి, సామర్థ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షోభం నుండి సంక్షేమం వైపు, విధ్వంసం నుండి వికాసం వైపు పయనిస్తున్నదని రాష్ట్ర ట్రై కార్ ఛైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు బెల్లయ్య నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బ్రిటీష్ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పండుగ రోజని, మన దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి సగర్వంగా మువ్వన్నెల జెండా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు. ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని, సుధీర్ఘ పోరాటాల ఫలితం ఈ స్వాతంత్ర్యం అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలకు వెలకట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యం, అటువంటి మహనీయులందరి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నీతి అయోగ్ సమావేశంలో గుర్తు చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతివైపు పయనం సాగిస్తున్నదని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు. సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పండుగ వేళ జిల్లా సమగ్రాభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి మిగతా 6లో..

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రామకృష్ణాపూర్, ఆగస్ట్ 15 (జనంసాక్షి): 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రాజు జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో రాజీవ్ చౌక్ లో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, ఐఎన్టీయూసీ కార్యాలయంలో తేజావత్ రాంబాబు, బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు రాజారమేష్, బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన జెండా వందనం కార్యక్రమంలో నాయకులు ఆరుముళ్ల పోషం జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. రాజీవ్ చౌక్‌లో పలు కుల




సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య జెండా ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి ఆధ్వర్యంలో అధ్యక్షులు ఆరంద స్వామి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్యం తీసుకొచ్చారని కొనియాడారు నాయకులు. అమరజీవుల ఆశయ సాధనకు నేడు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దేశ రక్షణలో సైనికులు దేశానికి రక్షణ ఇస్తున్న మాదిరిగానే ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని ఎస్సై రాజశేఖర్ అన్నారు. పుర ప్రజలకు పలు పార్టీల నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బెల్లంపల్లిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

బెల్లంపల్లి, ఆగష్టు 15, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మూడు రంగుల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, సుభాష్ నగర్ లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, భవిత డిగ్రీ కళాశాలలో, కాల్ టెక్స్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్, సివిల్ జూనియర్ మేజిస్ట్రేట్ కార్యాలయంలో జడ్జి ముకేశ్ కుమార్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రవి కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్, తహసీల్దార్ కార్యక్ర మంలో తహసీల్దార్ కృష్ణ, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ కాంపెల్లి శంకర్, బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ లో ఆర్ఐ సంపత్, శాంతిఖని గనిపై గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డిప్యూటీ సీఎంఓ మధుకర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో, సిపిఐ పార్టీ కార్యాలయంలో, బీజేపీ పార్టీ కార్యాలయంలో, టీడీపీ పార్టీ కార్యాలయంలో, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, టీబీజీకేఎస్, సీఐటీయూ, టీఎన్టీయూసీ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

**పోలీసులకు ప్రశంస పత్రాలు అందజేత.**



స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పోలీసులకు ప్రశంస పత్రాలు అందజేశారు. తాండూర్ మండలం నర్సాపూర్‌లో గర్భిణీని వాగు దాటించి సకాలంలో ఆసుపత్రికి పంపించి ప్రాణాలను కాపాడినందుకుగాను తాండూర్, మాదారం ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య, పోలీసులకు, 108 సిబ్బందికి, అంగన్వాడీలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రతి అంకితభావంతో విధులు నిర్వహిస్తే అవార్డులు వాటంతట అవే వస్తాయని అన్నారు.

## హమాలీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



బెల్లంపల్లి, ఆగష్టు 15, (జనంసాక్షి): హమాలీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టు బడి ఉందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని అగర్వాల్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా హమాలీ సంఘం మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వారి అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టను న్నదని అన్నారు. హమాలీ సంఘం నాయకులు హమా లీల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పంది ంచి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు, హమాలీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్దవంగర ఆగష్టు 15(జనంసాక్షి): మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మహేందర్, ఎంపీడీఓ కార్యాలయంలో వేణుమాధవ్, పోలీస్ స్టేషన్లో క్రాంతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బిఆర్ఎ ఓస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, లైన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు మల్లికార్జున చారి, కేజీబీవీ పాఠశాలలో స్రవంతి, ఆయా గ్రామాలలో పాఠశాలలో అధికారులు,మరియు శ్రీరామ్ బుచ్చి రాములు స్మారక గ్రంథాలయంలో స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రథమ శ్రేణితో సాధించిన విద్యార్థితో ఒకరు గంగాధరి గణేష్, ముందుగా 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రంగు మురలి, రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,మహేష్, శ్రీనివాస్, వెంకన్న, అధికారులు ఆర్ఐ లస్కర్, సరూప, రోహిత్ అయ్యప్ప రెడ్డి అశోక్, మధుయాకన్న, వెంకటయ్య, ప్రజలు విద్యార్థు ు పాల్గొన్నారు..

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



శాయంపేట, ఆగస్టు 15 (జనంసాక్షి): భారతదేశానికి స్వతంత్రం వచ్చి 79 వసంతాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శాయంపేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలో, వివిధ పార్టీ కార్యాలయాలో, కుల సంఘాల భవనాల ముందు అధికారులు ,నాయకులు ,కుల పెద్ద మనుషులు జెండాలను ఆవిష్కరించడం జరిగింది. జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు అనేకమంది వీరులు తమ ప్రాణాలు వదిలి ,ప్రాణ త్యాగాలు చేశారని త్యా గాలను మరువద్దని అన్నారు. దేశ ప్రగతికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని అన్నారు.

## ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి కి అవార్డు



నర్సంపేట ఆగస్టు 15 (జనంసాక్షి): నర్సంపేట నియోజకవర్గం లో నెక్కొండ మండలానికి చెందిన బొల్లి కొండ పంచాయతి కార్యదర్శులు పనిచేస్తున్న మిట్టపల్లి పెంటయ్య 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగ అవార్డు మా గ్రామానికి చెందటం చాలా సంతోషకరమైన విషయమని మాజీ సర్పంచ్ శ్రీధర్ శుక్రవారం అన్నారు ఆయన మాట్లాడుతూ ఆ గ్రామ ప్రజలు. అనుకూలంగా ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పని ఇంట్రెస్ట్ గా పని చేస్తూ గుర్తింపు పొందుతున్నాడు పేర్కొన్నారు. నేషనల్ అవార్డు. స్వేచ్ఛ భారతి అవార్డులు ఆ గ్రామానికి దక్కించటం అతని పాత్ర ఎంతో ఉందని ఆయన తెలిపారు . ప్రతిరోజు ఆరు గంటలకే గ్రామాల ఉంటూ సిబ్బందితో పని చేస్తూ వ్యక్తిని గ్రామస్తులతో ఎప్పటికప్పుడు మంచి తనతో పని చేస్తాడని పేర్కొన్నారు . జిల్లా కలెక్టర్ ద్వారా అవార్డు తీసుకోవడం మా గ్రామానికి ఎంతో గర్వ కరువైన విషయమని. అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన. వ్యక్తిని. అతనిది కొత్తగూడ మండలం వేలు బెల్లి గ్రామానికి చెందిన. వాడని కష్టం విలువ తెలుసని ఆయన పేర్కొన్నారు

## కాసిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




కాసిపేట ఆగస్టు 15(జనంసాక్షి): కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన్ వద్ద కాసిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చెట్టి శ్రీధర్ జాతీయ జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కంటం తిరుపతి, ముఖ్య సహదారులు సయ్యద్ నజీర్, గౌరవ అధ్యక్షులు టంగుటూరి రవి రాజ్, సభ్యులు కూకట్ల రాజేష్, గంధం దినేష్, అలుగం సురేష్, మోతి రామ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఖలీల్, ఉపాధ్యాయులు అందె నాగ మల్లయ్య, గణేష్, పీడీ శ్రీనివాస్ గౌడ్, మాజీ రైతు సమితి అధ్యక్షులు దుర్గం పోషం, నాయకులు రాంటెంకి వాసుదేవ్, లంక లక్ష్మణ్, మేడ సమ్మయ్య, గోలేటి స్వామి, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, ఆయా పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలుస్తున్నారు

- టిడబ్ల్యూజెఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్



**భూపాలపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):**జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లక్ష్యమని, జర్నలిస్టు మరణిస్తే 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, హక్కులను సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. శుక్ర వారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుకు జీతభ త్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురని తెలిపారు.జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు .అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డ్స్ అందించటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో వివిధ రకాల మీడియా సంస్థలు పుట్ట గొడుగుల పుట్టు కోస్తున్నాయని పోటీ ప్రపంచాన్ని తట్టుకునేం దుకు జర్నలిస్టులకు గడ్డుకాలం రాబోతుందని హెచ్చరించారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. యూనియన్ సభ్యత్వనమోదును పూర్తి చేసుకొని త్వరలోనే జిల్లా మహా సభలు నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మంచి ఆలోచన విధానంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం టియుడబ్ల్యూ జే హెచ్(143) టియుడ బ్ల్యూజే (ఐజేయు) చెందిన కొందరు నాయకులు టిడబ్ల్యూజేఎఫ్ లో చేరడంతో వారికి దయాసాగర్ సభ్యత్వం అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్, గుజ్జ సారేశ్వర్ రావు, చెరుకు సుధాకర్, ములకల లక్ష్మారెడ్డి, దూలం కుమార స్వామి,జగన్, వెల్దండి సత్యనారాయణ, రహీం పాషా,సృజన్, ఆకుతోటప్రవీణ్, భూమిరెడ్డి, భాస్కర్, సమీర్,మార్క మురళీ కృష్ణ,రాజేందర్, సాగర్,తిరుపతి, మాదాసి ఉమేష్, ప్రభాకర్, లతోపాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

- ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



**పాలకుర్తి, ఆగస్టు 15 (జనంసాక్షి):** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా రెపరెపలాడింది, మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగేశ్వర చారి, చాకలి ఐలమ్మ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ లావుడియా మంజుల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, సీఐ కార్యాలయంలో సిఐ జానకిరామ్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి పరమేశ్వరి, రైతు వేదిక కార్యాలయంలో ఏవో శరత్చంద్ర, ఐకెపి కార్యాలయంలో ఏపీవో  చంద్రశేఖర్, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, బిజెపి కార్యాలయంలో అధ్యక్షుడు మారం రవికుమార్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, చెన్నూరు గ్రామంలో జనతా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతమల్ల గణేష్.జాతీయ జెండాలనుఆవిష్కరించారు.



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితమే నేటి స్వతంత్రమని దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు వారి ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా  రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందరావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జిల్లా వివిధ శాఖల అధికారులు స్వాతంత్ర సమరయోధులు ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాటయోధులకు జోహార్

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామెర గట్టయ్య



**భూపాలపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాల రాజన్న భవన్ కార్యాలయంలో 79వ స్వతంత్రదినోత్సవం ఘనంగా జెండా ఆవిష్కరించి నిర్వహించారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కాసర్ల ప్రసాదరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ భారత స్వతంత్రం కోసం పోరాడి అమరవీరులైన భగత్ సింగ్ సుఖీదేవ్ శివరాం రాజ్ గురు రాజ్యాంగం రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్ కి జోహార్లు అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యూఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్, రాళ్లబండి బాబు,ఎస్ మనోజ్, జయశంకర్, కే నరసింహారెడ్డి, ఎండి సలీం,సిహెచ్ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# మత్తడి పోస్తున్న పాకాల సరస్సు సందర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ఆగస్టు 15 (జనంసాక్షి):** నర్సంపేట నియోజకవర్గం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నర్సంపేట నియోజకవర్గం లోని పాకాల సరస్సు అలుగుపో వడంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి  పాకాల కట్ట మైసమ్మకు కుంకుమ పసుపులతో పూజలు చేసి అనంతరం పాకాల అలుగులో ప్రవహిస్తున్న గంగమ్మకు కుంకుమ పసుపు పుష్పాలను సమర్పించి గంగమ్మ తల్లిని శిరస్సుపై చల్లుకొని అభివందనం చేశాడు.అనంతరం పాకాల మత్తడి పోస్తుండగా చూసేందుకు వచ్చిన పర్యాటకులంతా ఎంతో ఆహ్లాదకరంగా  ఎమ్మెల్యే సెల్ఫీలు ఫోటోలు దిగారు  ఆయన మాట్లాడుతూ అధికారికంగా 25 వేల ఎకరాలు అనధికారికంగా 35 వేల ఎకరాల భూమికి సాగు నీరు అందించే ఈ పాకాల సరస్సు నాటి కాకతీయులు ఇచ్చిన వరమని దానికి ప్రతి ఏటా వర్షుడు తోడై ఈ ప్రాంత ప్రజలకు మాకు ఆశీర్వాదం అందిస్తున్నారని అత్యధిక దిగుబడినిస్తూ ప్రతి సంవత్సరం రెండు పంటలతో ఈ ప్రాంతం విరసిల్లే విధంగా సాగుతుందని అన్నారు అతి త్వరలో పాకాల ఆయకట్టు కాలువలను అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు కలగకుండా నీరందించేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో  నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖానాపురం మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**గణపురం, ఆగస్టు 15(జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఎలుక పెల్లి సాంబలక్ష్మి  గురువారం అనారోగ్యంతో మరణించగా  మృతురాలి కి దాన సంస్కారాల కోసం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో  విరాళాలు సేకరించి వారి మేనకోడలైన  బోట్ల స్వప్న సతీష్ లకు 3000 రూపాయలు ఆర్థిక సాయం శుక్రవారం అందించారు.  ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య ,ఎమ్మార్పీఎస్ మాజీ  అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కోలేపాక అనిల్, కొలెపాక శంకర్, మల్యాల రమేష్, మైనార్టీ మండల నాయకుడు  ఎండి సైదులు, ఎండి మౌల, పాల్గొన్నారు.

# సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం డిసిసిబి, పిఎసిఎస్ పలకవర్గ పదవి కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా  హర్షం వ్యక్తం చేస్తూ  పిఎసిఎస్ చైర్మన్ దూదీపాల నరేందర్ రెడ్డి,పాలకమండలి సభ్యులు శుక్రవారంరోజు న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ముందుగా 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని  ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి జెండాఆవి ష్కరణ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లా డుతూ పెరిగిన పదవీకాలం లో ఎప్పటిలాగే రైతులకు అందుబాటులో ఎరువుల విక్రయాలు, పంట రుణాలు ద్వారా రైతులకు సేవ చేస్తాం అన్నారు.కేంద్ర ప్రభుత్వం వారు కొత్తగా ప్రవేశపెట్టిన ఎఫ్ పి ఓ స్కీముల ద్వారా రైతులకు మరింత సేవ చేసే భాగ్యం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి  బ్యాంకు మేనేజర్ మహబూబాబి ,అసిస్టెంట్ మేనేజర్ స్వప్న, సీఈవో ఎండి మగ్దుం అలీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్  చిర్ర నాగరాజు, సంఘ డైరెక్టర్లు చింత ఎల్లయ్య ,తోట సత్య నారాయణ ,చల్ల సత్తిరెడ్డి, చట్ల యాకయ్య, తోట అంజయ్య ,వక్కల లక్ష్మి, గుగులోతు ఉమ్లా నాయక్, కేశిరెడ్డి రఘోత్తం రెడ్డి ,వెన్నం రమ ,మారేపల్లి కిషన్ రెడ్డి,సిబ్బంది మతిన్ అలి, రాజు ,రాంప్రసాద్ ,సృజన, రైతులు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చిట్యాల, ఆగస్టు15( జనంసాక్షి):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో79వ స్వాతంత్ర దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసి ల్దార్ షేక్ ఇమామ్ బాబా,పోలీస్ కార్యాలయంలో సీఐ మల్లేష్ యాదవ్, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ వాల్య నాయక్, మార్కెట్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ఎండి రఫీ, మండల కేంద్ర కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుర్ర వెంకటేష్, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కట్కూరి మొగిలి,చిట్యాల సివిల్ దవాఖానాలో ఇన్చార్జి సూపరిడెంట్ శ్రీకాంత్, పిఎసిఎస్ ఆవరణలో చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యా యులు,వివిధ కుల సంఘాలు, పార్టీల నాయకులు, గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ బహూకరణ



**చెన్నారావుపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ లను మండల విద్యాశాఖ అధికారిని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళ శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు జగన్ మోహన్ అతని సోదరీమణులు కొడకండ్ల విజయలక్ష్మి, పట్టూరు శ్రీలతలతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు రూ.30 వేల విలువ చేసే స్పోర్ట్స్ యూనిఫామ్ లను అందించారు.ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నర్సంపేట ఆగస్టు 15(జనంసాక్షి):** నర్సంపేట స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందోత్సాహాలతో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కల్వచర్ల అమర్ నాథ్ పతాకావిష్కరణ గావించి తరువాత దేశ భక్తి , సమాజంలో మసలు కోవలసిన తీరు , చదువు సంస్కారం , దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన సమరయోధుల అడుగు జాడలలో నడుచు కోవలసిన తీరు తెన్నుల గురించి మార్గదర్శనం గావించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల దేశ నాయకుల వివిధ వేషధారణలు, దేశభక్తి గీతాల నృత్య ప్రదర్శనలు , పిరమిడ్ ఆకారంలో ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెపాటి శ్రీధర్, చైర్ పర్సన్ మతి శ్రీవిద్య,డిజియమ్ చేతన్,ఎజియమ్ పద్మాకర్, ప్రిన్సిపల్ కల్వచర్ల అమర్ నాథ్,అకాడమిక్ కో-ఆర్డినేటర్లు శ్రీ తిరుమల్ రెడ్డి, మతి అశ్విని, సుధ , డీన్ చిరంజీవి, ప్రైమరీ ఇంచార్జ్ శ్రీమతి స్రవంతి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మతి మానస, తల్లి తండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ కు సన్మానం



**బచ్చన్నపేట ఆగస్టు 15(జనంసాక్షి):** బచ్చన్నపేట మండల రైతులకు అందుబాటులో ఉంటూ ఎరువుల విషయంలో పాలక మండలితో కలిసి సేవ చేస్తున్నటువంటి పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్‌కు తెలంగాణ ప్రభుత్వం పాలక మండలకి మరో ఆరు నెలలు గడువు పొడిగించినందున పత్రికా మిత్రులు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువలతో సన్మానించారు. ముందు ముందు ఎన్నో పదవులు చేపట్టాలని ప్రజా సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల బాల్ నరసయ్య. సందెల బాల సిద్ధులు. జంగిలి సాయిబాబు. కార్తీక్ ఉన్నారు.

# నెన్నెలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి, ఆగష్టు 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ ప్రకాష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అబ్దుల్ హై, పోలీస్ స్టేషన్లో ఎస్సై కే ప్రసాద్, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ దయాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారిణి సృజన, హై స్కూల్లో హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంజాల విద్యాసాగర్ గౌడ్, బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు అంగళి శేఖర్, టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు బుకల శంకర్, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ గీతం ఆలపించిన అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.



నెన్నెల హై స్కూల్లో 500 పైగా మార్కులు సాదించిన విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీరాంబట్ల రామూర్తి అయిదు వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించారు. లోటస్ పాఠశాల విద్యార్థులు వంద మీటర్ల భారీ జెండాతో చేపట్టిన ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. నెన్నెల మండల ఉపాధి హామీ ఏపీవో నరేష్ కు ఉత్తమ అవార్డు లభించింది, ఘనపూర్ పంచాయతీ కార్యదర్శి పద్మనాభం ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఉత్తమ అవార్డును ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణు గోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న నరేష్, పద్మనాభంను అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవలి వేడుకలు



**పర్వతగిరి ఆగస్టు 15 (జనంసాక్షి):** పర్వతగిరి మండలం కేంద్రంలోలో జాతీయ పతావిష్కరణ చేసిన వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నిటి అనిల్ రావు మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కుసం రామ చంద్రు , కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మహా ముత్తారం ఆగస్టు 15 (జనంసాక్షి):** మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు, పోలీస్ స్టేషన్ కార్యాలయం ముందు, ఆరోగ్య కేంద్రం ముందు, పశు వైద్య కార్యాలయం ముందు, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందు, పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలాపించి ఘనంగా విజయవంతం చేశారు. గ్రామాల్లో పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల యందు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎంతో వైభవంగా జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మల్హర్,ఆగష్టు 15 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, కొయ్యూరు పోలీస్ స్టేషన్, తహసీ ల్దార్ కార్యాలయం, ఎంపీ డీవో కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరు పుకొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె రవి కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాస్,పిహెచ్‌సిలో వైద్యాధికారి వినయ్ భాస్కర్,జెండా ఆవిష్కరణ చేశారు.మాజీ ఎంపిపి చింతల పల్లి మలహల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మ న్ ఇప్ప మొండయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ముదిరాజ్ కులస్తులు, ఎమ్మార్పీఎస్, వివిధకుల సంఘాల నాయకులు, కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయ కులు తాడిచర్ల హనుమాన్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేశారు. జడ్పీహెచ్ఎస్ పెద్ద తుండ్ల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు తిరుపతి పతాకావిష్కరణ చేసి త్యాగధనుల స్ఫూర్తిని పొందాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవలి వేడుకలు



**గూడూరు,ఆగస్టు15(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో 79వ,గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నిమ్మతోట నాగ భవాని,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీవో సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి,గ్రామ పంచాయతీలో కార్యదర్శి అశోక్,ఎం ఆర్ సి.లో ఎంఈఓ జే.రవికుమార్,పోలీస్ స్టేషన్ లో సీఐ సూర్య ప్రకాష్,బాలికల హైస్కుల్ లో హెచ్‌ఎం సుజాత,ఎస్సి బాలుర హాస్టల్ లో వార్డెన్ ఆకుల రాజశేఖర్, గిరిజన బాలుర ఆశ్రమ హైస్కుల్ లో హెచ్‌ఎం.సురేందర్ రావు,ఐసిడిఎస్‌లో ప్రాజెక్టు అధికారి నీలోఫర్ అజ్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ ఎండీ అబ్దుల్ మాలిక్,ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఎన్.బిక్షపతి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పరుశురాములు,అరవింద హైస్కూల్‌లో కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ ,త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.అనంతరం ఎమ్మార్వో నాగ భవాని విద్యార్థులకు నోట్ బుక్స్,చాక్లెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఓ రఫీ,డిప్యూటీ తహసిల్దార్ కోమల,నాయకులు చిట్టే వెంకన్న వాంకుడోత్ కొమ్మాలు నాయక్,మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసిం,సునావత్ రమేష్ నాయక్,సమ్మెట సుధాకర్,మేరెడ్డి సురేందర్,అంబటి సంపత్,ఆ ధికారులు, సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**పరకాల, ఆగస్టు 15 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గ పట్టణ కేంద్రం రాజుపేట అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటేరు కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా 18వ వార్డు అధ్యక్షులు పసుల శ్రీనివాస్ పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం రావడం మహానుభావుల కృషి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దార్న వేణుగోపాల్, నాయకులుఏకు రవికుమార్, ఒంటేరు బాబు, రమేష్, వేణు, సురేష్, గోవిందు రవీందర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం

- సింగపురం ఇమ్మానీయేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు15 (జనంసాక్షి):** సింగపురం కుటుంబానికి నమ్ముకొని మా వెంటే ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటా మని కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎదునూరి వెంకటేష్ సతీమణి లక్ష్మి ఇటీవల మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ శుక్రవారం వారి నివా సానికి వెళ్లి నివాళులు అర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేష్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగాఉంటామని భరోసా ఇచ్చారు. నమ్ముకు న్న ప్రతికార్య కర్త కుటుంబానికి కంటికిరెప్పలా కపడుకుంటామని అన్నారు. జాఫర్ గాడ్ మండలానికి చెందిన మంగలపల్లి ఐలయ్య, మాడరాజు నాగరాజు లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయుడు సింగపురం ఇమ్మాని యేల్‌రాజ్ శుక్రవారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుం బాలను కంటికి రెప్పలు కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్ణ,మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్, ఎంపీ టీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్, మండల అధికార ప్రతినిధి ముక్తార్ ఆలీ, మండల ప్రధాన కార్యదర్శి నారగొని పద్మ ,చీల్పూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి,నాయకులు సాల్మాన్, తాటికొండ సంపత్, సుమలత,ప్రతీష్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మరిపెడ ఆగస్టు 15 (జనంసాక్షి):** మరిపెడ మండలంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు మండల కేంద్రంలో ఎమ్మార్వో , ఎంపీడీవో, అగ్రికల్చర్, పలు కార్యాలయాల్లల్లో పాఠశాలల్లో అధికారులు ప్రధానోపాధ్యాయులు జాతీయ పథకాన్ని ఎగురవేసి తమ తమ కార్యాలయంలో పాఠశాలల్లో ప్రసంగాలు చేస్తూ మహనీయులు ఎంతోమంది త్యాగ ఫలితమే మనం ఈరోజు చేసుకునే స్వాతంత్ర దినోత్సవం అని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి ఎంతో కృషితో పట్టుదలతో ధైర్యసహసాలతో పోరాడి సాధించిన స్వతంత్రం అని ఈ స్వతంత్ర భారతదేశంలో ప్రతి పౌరుడు దేశాన్ని ప్రేమించి దేశ గౌరవాన్ని కాపాడే దిశగా ఎదగాలని విద్యార్థులు రేపటి పౌరులుగా దేశభక్తితో ముందుకు సాగాలని వారు చేసిన త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేస్తూ వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుస్తూ దేశ గౌరవాన్ని కాపాడుకుంటూ దేశ అభ్యున్నతికి పాటుపడాలని ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతగా దేశ శాంతి భద్రతల్లో భాగస్వాములై ముందుకు సాగాలని ఈరోజు భారతదేశ అంటే ప్రపంచ దేశాలలో ఒకటిగా గుర్తింపు పొందుతుందని ఇంకా విద్యార్థులు యువత మంచి స్థాయిని సంపాదించుకొని భారత కీర్తిని చాటి చూపాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రాజేష్ రెడ్డి శుక్రవారం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

**చెన్నారావుపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** అమీనాబాద్ సొసైటీ ఆవరణలో సొసైటీ చైర్మన్ మురహరి రవి శుక్రవారం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో పులి రమేష్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** బిఆర్ఎస్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న శుక్రవారం జాతీయ జెండాను



ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, భూక్య రవీందర్, కుసుమ నరేందర్, గట్ల కృష్ణయ్య, అడప అశోక్, గ్రామ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, పాల్గొన్నారు.

**చెన్నారావుపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు కోరె కుమారస్వామి, చీర అశోక్, పాల్గొన్నారు.

**పరకాల, ఆగస్టు 15 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని బిట్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ పిండి యుగేందర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి పతాక ఆవిష్కరణ చేయగా, వేడుకలలో భాగంగా విద్యార్థిని ,విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషాధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు దేశభక్తి పాటలతో నృత్యాలతో,ఉపన్యాసాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ పిండి యుగేందర్ మాట్లాడుతూ స్వాతంత్రం అనేది కేవలం ఒక పదం కాదని అది మన గర్వ భావన,మన బాధ్యతాయుత భావమని, కార్యాచరణకు పిలుపని తెలిపారు .మన దేశ స్వాతంత్రం కోసము అవిశ్రాంతంగా పోరాడిన మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువ లేనివని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**నర్సంపేట ఆగస్టు 15 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని 17వ వార్డు ఇన్చార్జి ఇస్లావత్ పద్మ భాయ్. శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి . ఆదేశాల మేరకు పీసీసీ సభ్యులు పెండెం రామానంద్. పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్. బిఆర్ఎస్ పార్టీ అప్పాల సుదర్శన్ . అమ్మ అప్పాల సరోజన. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల ప్రతాపరెడ్డి .17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్.పటేల్ ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సహకారంతో ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

- చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు15 (జనంసాక్షి) :** చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థా నాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఆలయాన్ని అన్నివిధాల అభివృద్ధిచేస్తానని చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు జెండా ఎగర వేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేశ్ ,వేముల వెంకటేశ్వర్లు, రత్నాకర్ రెడ్డి , చల్ల వెంకట రమణ దేవి,బుక్య శ్రీను నాయక్, కొలిపాక రాజు, ఈఓ బి లక్ష్మీ ప్రసన్న, ప్రధాన అర్చకుడు బ్రాహ్మ ణపల్లి రవీందర్ శర్మ అర్చకులుసౌమిత్రి శ్రీరంగాచార్యు లు, కృష్ణమా చార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న

- ఎస్సై సృజన్ కుమార్



**పాలకుర్తి/ దేవరుప్పుల ఆగస్టు 15 (జనంసాక్షి):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ఎస్సైగా సృజన్ కుమార్ ఉత్తమ సేవలను అందించినందుకు గాను, 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా, శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్, జాయింట్ కలెక్టర్ రోహిత్ సింగ్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్‌కు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్న దోపతి రాంరెడ్డి

- భార్య సంవత్సరీకము సందర్బంగా అనాధ ఆశ్రమాలకు రూ, 1 లక్ష 30 వేలు విరాళాల అందజేత



**పాలకుర్తి, ఆగస్టు 15 (జనంసాక్షి):** మండలంలోని నారా బోయిన గూడెం గ్రామస్తుడు, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు. దోపతి రాంరెడ్డి తన భార్య సంవత్సరీకానికి అందరిలా కాకుండా అనాధ వృద్ధాశ్రమలకు రూ, 1 లక్ష 30 వేల రూపాయలను డొనేషన్స్ (విరాళాలు) అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు, పోయిన సంవత్సరం తన భార్య చనిపోతే ఆమె శరీరాన్ని జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజికి అప్పగించారు, ఈ సంవత్సరం ఆమె జ్ఞాపకార్థం 1) సహృదయ అనాథ వృద్ధాశ్రమం (హన్మకొండ)30 వేలు, 2)వర్ధన్ ఆశ్రమం (జనగామ) 30 వేలు, 3) అనాథ విద్యార్థి గృహం (హైదరాబాద్)30 వేలు, 4)ప్రేమ సదనం అనాథ వృద్ధాశ్రమం ,(సీతారాం పురం) 20 వేలు, ఇదే కాకుండా వావిలాల హై స్కూల్ కు 20 వేల రూపాయలు విరాళంగా అందజేశారు, అనాథ పిల్లలకు సహాయం చేయాలని దృక్పథం కలిగిన రామ్ రెడ్డి సహృదయానికి ప్రగతి శీల భావాలకు అనాథాశ్రమాల యజమాన్యం, పలువురు ప్రజలు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు,

# త్యాగ ఫలాలు అందరికీ అందేలా ప్రజా ప్రభుత్వం కృషి

వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను వేగవంతం చేశాం. నర్సంపేటలోని మెడికల్ కాలేజ్, హాస్పిటల్ కార్యకలాపాలు ప్రారంభించుకోవడం జరిగింది. వరంగల్ పాత బస్ స్టేషన్ స్థానంలో అత్యంత అధునాతన సౌకర్యాలతో కొత్త బస్ స్టాండును వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. పాకాల బయో డైవర్సిటీ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతున్నది. భద్రకాళి ఆలయం చుట్టూ మాడ వీధులు, రాజ గోపురాల పనులు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. వరంగల్ జిల్లాలో మహాలక్ష్మి పథకం కింద కోట్లాది మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని, గృహలక్ష్మి పథకం ద్వారా వేలాదిమంది మహిళలు ఉచిత సిలిండర్ల పథకాన్ని, గృహ జ్యోతి పథకం కింద లక్ష మందికి పైగా కుటుంబాలు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ను ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకు లింకేజి కింద 7933 స్వశక్తి మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి 475 కోట్ల రుణాలు మంజూరు చేసి రికవరీ చేసినందుకు గాను వరంగల్ జిల్లాకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించినందుకు అభినందనలు తెలియజేశారు. 75 వేల వ్యవసాయ బావులకు 24 గంటల ఉచిత విద్యుత్ అలాగే 250 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నాం. ఖరీఫ్ సీజన్కు సంబంధించి విత్తనాలు, ఎరువులు తగినంతగా స్టాక్ అందుబాటులో ఉంచి నకిలీ విత్తన, ఎరువుల కొరత అరికట్టటకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం మని పేర్కొన్నారు. జిల్లాలో ఈ ఏడాది దాదాపు ఐదు వేల ఎకరాలలో పామ్ ఆయిల్ తోటలు లక్ష్యంగా సాగుతున్నామన్నారు. మత్స్య శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 11 వేల టన్నుల చేపలు, రొయ్యలు ఉత్పత్తి చేశాం. రిజర్వాయర్ల, మధ్యతరహా చెరువులలో 82 లక్షల చేప పిల్లలను వేసి దాదాపు 16 వేల మంది మత్స్య కారులకు లబ్ది చేకూర్చామని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, గౌరవ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి, రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కి, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, న్యాయమూర్తులకు, సిటీ పోలీస్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కి, జిల్లా అధికారులకు, శుభాకాంక్షలు తెలుపుతూ ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు.




## దాతల కోరిక మేరకు అన్నదానం

**బెల్లంపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం దాతల కోరిక మేరకు అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పేరు తెలపడానికి ఇష్టపడని గుప్త దాత సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు పాల్గొని అమ్మఒడి సభ్యుల పనితీరును అభినందించారు. గత ఐదు సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదానం చేపట్టడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో సేవా స్ఫూర్తిని ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆకాంక్షించారు. పేదలకు, అనాథలకు, ఆకలితో అలమటించే అభాగ్యులకు ఉచితంగా భోజనం అందించడం గొప్ప కార్యక్రమం అని స్వయంగా ఆయన వడ్డించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, లెంకల శ్రావణ్ కుమార్, మాటూరి వరప్రసాద్, ఎండీ ఏజాజ్, యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**గూడూరు, ఆగస్టు15 (జనంసాక్షి):** ఇటీవల గూడూరు మండలం సితానగరం గ్రామానికి చెందిన తాటి రాకేష్ మృతి చెందగా శుక్రవారం యంగ్ ఇండియా సేవా సమితి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేసి,మనోధైర్యాన్ని కల్పించి, అండగా ఉంటామని భరోసాను కల్పించారు. ఈకార్యక్రమంలో యంగ్ ఇండియా సేవ సమితి సభ్యులు భూక్యా మంగీలాల్ నాయక్, ఆకుల రమేష్ పటేల్,సెగ్గాం కృష్ణ సీఆర్పీఎఫ్,వలబోజు వెంకటేశ్వర్లు చారి,గోపు రంగా రెడ్డి,మైధం రాజు పటేల్ గ్రామ పెద్దలు ఈరెల్లి కొమురయ్య, చంచ పాపయ్య,మెడ బుచ్చిరాములు,మెడ సాంబయ్య,ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి వ్యక్తికి అన్ని సేవలు అందాలి

**డాక్టర్ గోపాల్ సింగ్**



**నిర్మల్ రూరల్, ఆగష్టు 15(జనం సాక్షి) :** ప్రభుత్వాసుపత్రులలో ప్రతి వ్యక్తికి అన్ని విధాల సేవలు అందించాలని నిర్మల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గోపాల్ సింగ్ తెలిపారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఎందరో త్యాగమూర్తుల ఫలితంగానే ఈరోజు భారతదేశం అన్ని రంగాలలో ప్రపంచంలోనే ముందుకు దూసుకు వెళ్తుందని తెలిపారు. దేశంలో ప్రతి వ్యక్తి మామూలు స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఎదిగారంటే నాటి త్యాగమూర్తుల ఫలితమేనని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వాసుపత్రులపై ప్రజలు నమ్మకం పెట్టుకొని ఆసుపత్రులకు వస్తుంటారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలు అందించే విధంగా డాక్టర్లు,వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. సందర్భంగా ఆస్పత్రిలో సేవలు అందించినందుకు గాను ఉద్యోగులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పలువురు ఉద్యోగులు పాటలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శారద,మాత,శిశు సంరక్షణ ఆసుపత్రి హెచ్ ఓ డి డాక్టర్ సరోజ, ప్రధాన ఆస్పత్రి అదనపు సూపర్డెంట్లు డాక్టర్ విశ్వనాథ్,డాక్టర్ రవికుమార్,ఆర్ఎంఒ డాక్టర్ సమత,వైద్యులు డాక్టర్ అరుణ్ రెడ్డి,డాక్టర్ రవికుమార్,డాక్టర్ దరహాస,నర్సింగ్ అధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సంక్షోభం నుండి సంక్షేమం వైపు పయనిస్తున్న తెలంగాణ

మీకు తెలియచేడానికి సంతోష పడుతున్నట్లు చెప్పారు. ధరణిస్థానంలో రెవిన్యూ పరిపాలనలో సురక్షిత, విసూత్నమైన అత్యాధునిక ఆన్లైన్ పోర్టల్ అయిన భూ భారతి ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా 223 గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సుల్లో 53 వేల 763 దరఖాస్తులు స్వీకరించి వచ్చిన ప్రతి ధరఖాస్తుకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహిస్తూ అర్హులకు భూ పట్టాలు జారీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టడం జరిగిందని, మొదటిదశలో ఇంటి స్థలం ఉన్న నిరుపేదలను ప్రామాణికంగా తీసుకుని 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాకు 3 వేల 512 ఇండ్లు మంజూరు కాగా, 2 వేల 324 ఇండ్లు గ్రౌండ్ అయ్యాయని, 922 ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉండగా ఇప్పటి వరకు 8 కోట్ల 28 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. రైతు భరోసా మొత్తాన్ని ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడంతో పాటు తొలకరి ప్రారంభంలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసి రైతులకు వెన్నుదన్నుగా నిలవడంతో రైతాంగంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయని చెప్పారు. జిల్లాలో లక్షా 15 వేల 963 మంది రైతులకు 139 కోట్ల 54 లక్షల 73 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించామని, రుణభారం తీరి, పెట్టుబడి చేతికందడంతో గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొందని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమాచార, వైద్య, సంక్షేమ, ఉద్యాన, వ్యవసాయ, మత్స్య శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అటవీ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్పై చర్యలు తీసుకోవాలి

- విద్య శాఖ పైన కొరవడిన పర్యవేక్షణ
- నిర్లక్ష్యపు నీడలో ఉపాధ్యాయులు



**చిట్యాల ఆగస్టు 15 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల (వెలుగు) ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు, మండల అధ్యక్షులు పర్లపెల్లి కుమార్,ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా తొమ్మిదవ తరగతి చదువుతున్న దైనపల్లి సిరి జెండా పనులు చేస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురైంది.స్పందించిన ప్రిన్సిపాల్ వెంటనే సామాజిక హాస్పిటల్కు తరలించి మెరుగైన వైద్యం కోసం హనుమకొండ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబా ఎంఈఓ కోడెపాక రఘుపతి పరామర్శించి విద్యుత్ షాకుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.అనంతరం పలు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థిని ని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లనే ఈ యొక్క ప్రమాదం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాల నందు చదువుకుంటున్నారని గుండె నిబ్బరంగా ఉంటే, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంఈఓ ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థులతో పనులు చేయించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైన చెట్టరీత్య చర్యలు తీసుకుంటూ వారికి మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ స్పందించి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పిఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యనిర్వాక సమావేశం నిర్వహించారు. అదిలాబాద్ పట్టణంలోని జిల్లా సంఘభవనంలో పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఆడే నూర్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి . నర్ర నవీన్ యాదవ్ వార్షిక నివేదికను చదివి వివరించగా సంఘ సభ్యులు అందరూ తమ తమ అభిప్రాయాలు తెలియజేసిన తర్వాత ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేసి బీఎడ్తో ఉద్యోగం పొందిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు పీఎస్హెచ్ఎం ప్రమోషన్లు కల్పించాలి. సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్ర నవీన్ యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విట్టల్ గౌడ్, కనక అభిమాన్, జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసరి బాబన్న, జిల్లా కోశాధికారి ముజీబ్, జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ సంతోష్ కుమార్, తాంసి మండలం అధ్యక్షుడు రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ కృష్ణాష్టమి జయంతి ఉత్సవాలు

**మహదేవపూర్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** యాదవ సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పర్వవేయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం మహదేవపూర్ మండల కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి జయంతి ఉత్సవాల సందర్భంగా చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణలతో పాటు ఆటపాటలతో ఉట్టిగొట్టే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శ్రీ కృష్ణాష్టమి జయంతి ఉత్సవాల్లో విశిష్ట అతిథులు రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జాతీయ కార్యవర్గ తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సందెవేయిన మహేంద్ర నాథ్ యాదవ్తో పాటు యాదవ సంఘం జిల్లాఅధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు హాజరవుతారని తెలిపారు.

# బాలికల గురుకుల పాఠశాలలో 79 ఫీట్ల జాతీయ జెండా ఆవిష్కరణ

- తల్లితండ్రుల ఆకాంక్షలను పిల్లలు నెరవేర్చాలి
- కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి

**భీమదేవరపల్లి:ఆగస్టు15(జనంసాక్షి):** ప్రతీ ఏటా ఆగస్టు 15 తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను వైభవంగా జరుపుతారు.అయితే,1947 ఆగస్టు 15వ తేదీన జరిగిన చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటారు. భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు, నాయకులును వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటారు. అయితే,ఈ సారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఓ ప్రత్యేకత ఉంది.కాజిపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవ పురస్కరించుకుని 79 ఫీట్ల ఎత్తులో 9 ఫీట్ల పొడవు12 ఫీట్ల వెడల్పులో జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సంకల్పంతోగత వారం రోజుల నుండి పోలీసులు శ్రమించి 79 ఫీట్ల ఎత్తులో ఎర్పాటు చేశారు.శుక్రవారంభీమదేవరపల్లి మండలంలోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో 79 ఫీట్ల జాతీయ పతాకం ఏసీపీ ఆధ్వర్యంలో పీవీ రంగారావు బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వంగర ఎస్ఐ దివ్య జాతీయ పతాకం ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి సీఐ పులి రమేష్ కు ఎస్ఐలకు శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లితండ్రుల కష్ట



ఫలితంగా చదువుపై దృష్టి పెట్టి విద్యాభాసం ద్వారా ఉన్నంత స్థాయికి ఎదగాలని తల్లితండ్రుల కలలు నెరవేర్చాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాబోయే రోజుల్లో ఈ స్టేజి పైకి ముఖ్య అతిథులుగా రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, సాయిబాబు, దివ్య,ప్రిన్సిపాల్ అఫ్రిన్ సుల్తానా, ఉపాధ్యాయురాలు, హెడ్ కానిస్టేబు ల్ నాగేశ్వర రావు, కానిస్టేబుల్ మోహన్ బాబు,శోభన్ బాబు, రాజు, వివిధ పార్టీని రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న టేకుమట్ల ఎస్ఐ సుధాకర్



**టేకుమట్ల ఆగస్టు 15 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సుధాకర్ ప్రజాసేవే పరమ వాదిగా భావించి పని చేసే ఉద్యోగులకు గుర్తింపుగా స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ఉత్తమ పోలీసు అధికారి అవార్డు టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ కు దక్కింది ఈ అవార్డు తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ ఈ అవార్డు నాకు బాధ్యతను మరింత పెంచిందని సమర్థవంతంగా పట్టుదలతో ప్రజలకు సేవలు అందిస్తానన్నారు ఎస్ఐ సుధాకర్ కు అవార్డు రావడం తో మండల ప్రజలు అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

## మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**టేకుమట్ల ఆగస్టు 15 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో 79 వ నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపలన చేశారు అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గితాలాపన చేశారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దాసరి సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల పోరాట ఫలితమే ఈరోజు స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కోవడం శుభ పరిణామం అన్నారు వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు అనంతరం జాతీయ గీతాలాపన చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది మండల ప్రజా పరిషత్ సిబ్బంది అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఋణం మనం ఎప్పటికీ తీర్చలేము
- జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకాన్



**మహబూబాబాద్ బ్యూరో ఆగస్ట్ 15(జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయం లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి తో చాలా ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల సత్కార గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలను కొనియాడారు. దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల ఋణం మనం ఎప్పటికీ తీర్చలేము, కానీ వారి ఆశయ సాధన కొరకు ఎప్పుడూ మనం పాటు పడాలని తెలుపుతూ, ప్రజాస్వామ్యాన్ని, చట్ట వ్యవస్థను కాపాడటం మనందరి బాధ్యత అని తెలుపుతూ, ప్రతి పోలీసు ఉద్యోగి ప్రజల భద్రత కోసం, న్యాయ పాలన కోసం కట్టుబడి ఉండాలని, నేరాల నియంత్ర ణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ సమర్థ వంతంగా పనిచేయాలిని పేర్కొన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది, డిపిఓ సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ వెంట డీఎస్పీ తిరుపతి రావు , ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్ ఏఓ, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,డిపిఓ సిబ్బంది, పాల్గొన్నారు.

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 15 (జనంసాక్షి):**79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వరంగల్ జిల్లాదుగ్గొండి మండలం గిర్నిబావి కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.శుక్రవారం గిర్నిబావి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా



విష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తుందని ఎందరో త్యాగదనుల ఫలితంగా స్వాతంత్ర ఫలాలు అందుకుంటున్నామని ఆయన అన్నారు. స్వాతంత్ర సమరయోధుల సేవలను పునికి పుచ్చుకొని నేటి యువతరం ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపించి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజ్మీర దంజ్యా నాయక్,హింగే రామరావు,మాజీ ఎంపీటీసీలు అనువుల రాజిరెడ్డి,మట్ట రాజు, ఐఎన్టియుసి దుగ్గొండి మండల ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు డ్యాగం శివాజీ,గిర్నిబావి గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ మరియు నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు నూనావత్ జయరాం నాయక్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కోరె రాజేష్,గిర్నిబావి మాజీ ఉపసర్పంచ్ సతీష్,సీనియర్ నాయకులు చెన్నూరి అచ్చిరెడ్డి,అజ్మీర తిరుపతి,మంజా నాయక్,యార నర్సిరెడ్డి,బండారి ప్రకాష్,కొనుకటి రాజేందర్,అనుముల మల్లా రెడ్డి,మాదిరెడ్డి రాజు,ఆవాల శ్రీనివాస్ రెడ్డి,పెంతల రమేష్, సంతోష్,అంగత నాగరాజు,గౌనెగంగాధర్,ఈసంపెల్లి చేరాలు,పెండ్లి రమేష్, మండల యూత్ నాయకులు ఇజ్జగిరి నరేష్,బూర్గుల రాజబాబు మరియు ఆటో యూనియన్ సభ్యులు అలువాల రాజు,భూక్య సతీష్,గుండెబోయిన చిరంజీవి,అంబరగొండ రాజబాబు,రాంపాక భాస్కర్,దేవేందర్ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గణపురం, ఆగస్టు 15( జనంసాక్షి):** మండలంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గణపురం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కర్ణాకర్ రావు, తహసిల్దార్ కార్యాలయంలో మధురకవి సత్యనారాయణ స్వామి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వెంకటరమణ, పి.హెచ్.సిలో డాక్టర్ అల్లూరి అనూష, పశు వైద్యశాలలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఐలయ్య, మండల సమాఖ్య లో ఏపిఎం ఇమామ్,లు జెండా లుఆవిష్కరించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య, వివిధ పార్టీల నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు

- బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్

**బచ్చన్నపేట ఆగస్టు 15 (జనంసాక్షి):** విద్యార్థినీ విద్యార్థుల తోటే దేశ భవిష్యత్తు ముడిపడి ఉన్నదని బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షులు బంగారు మహేష్ అన్నారు. ఆగస్టు 15ను పురస్కరించుకొని మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మహేష్ అతని స్నేహితులు కన్నె అశోక్, కుక్కల కిషన్, లు కలిసి విద్యార్థులకు యూనిఫామ్, టై బెల్ట్, మరియు షూ అందజేసిన అనంతరం మాట్లాడుతూ మేం చదువుకున్నటువంటి పాఠశాలలో విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకొని గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రతి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు మించి ప్రభుత్వ పాఠశాలలో విద్య చాలా బాగుంటుందని దేశ భవిష్యత్తు కూడా విద్యార్థుల చేతులలోనే ఉంటుందని



తెలియజేశారు. అలాగే ముందు ముందు వారి తరుపున పాఠశాలకు విద్యార్థులకు ఇంకా సహాయ పడుతామని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం. తల్లిదండ్రులు. విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి

## గుగులోతు బాపు నాయక్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి గుగులోత్ బాపు నాయక్ ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడు కల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుక ల్లో జిల్లా స్థాయిలో పంచాయతీ విభాగంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన పల్లగుట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శి గూగులోతు బాపు నాయక్‌కు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పంచా యతీ కార్యదర్శి బాపు నాయక్ మాట్లాడుతూ తను చేసిన సేవలను గుర్తిం చి ఉత్తమ ప్రశాంశ పత్రం అవార్డు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పందరి చేతన్, డిపిఓ స్వరూప రాణి తో పాటు జిల్లా, మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించిన ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భూపాలపల్లి ఏరియా సింగరేణిలో ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఏరియా జిఎం కార్యాలయం నందు ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సుభాష్ కాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్క రించి సింగరేణిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారినీ శాలువాతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మాట్లాడుతూ అందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను గుర్తు చేసుకుంటూ వారి ఫలితమే మన అనుభవిస్తున్న స్వతంత్రం అన్నారు. సింగరేణి ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భవించి 135 సంవత్సరాలు అవుతుందని 10 మిలియన్ టన్నులతో ప్రారంభమైన ప్రస్తుతం 69 టన్నుల వరకు ఉత్పత్తి చేసాం. భూపాలపల్లి ఏరియాలో మైనింగ్ ప్రారంభమై దాదాపుగా 35 సంవత్సరాల అవుతుందని , రోజురోజుకు అభివృద్ధి చెందుతూ ఉత్పత్తిలో ముందుకు పోతున్నా మని అన్నారు. గత సంవత్సరం అత్యధికంగా ఉత్పత్తి సాధించామని అన్నారు. సింగరేణి విస్తరణలో భాగంగా ఇతర రాష్ట్రాల్లో నైని బ్లాక్ ప్రారంభమైందని అక్కడ కూడా ఈ సంవత్సరం ఉత్పత్తి ప్రారంభమవుతుందని, ప్రస్తుతం భూపాల పల్లి ఏరియాలో ములుగు జిల్లాలో కొత్త మైన్స్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, పాల్గొన్నారు.

## కేటీకే 1 ఇంక్లైన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా కేటీకే 1 ఇంక్లైన్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఐఎన్‌టియుసిఫిట్ కార్యదర్శి సోతుకు సమ్మయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడను అందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో మహనీయుల త్యాగాలతో ఏర్పడిన స్వాతంత్రాన్ని మనం అనుభవిస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నాయకులు ఆడెపు రఘుపతి ,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ భారత్ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు కూడిదిల రాయమల్లు, బాలరాజు, శ్రీనివాస్,దుర్గం రవి, ఎడ్ల రాజేందేర్,, టెంపుల్ కమిటీ ఛైర్మెన్ శ్రవణ్, మైన్స్ కమిటీ రగునాధ్ రెడ్డి, నాగరాజు, సేఫ్టీ కమిటీ ఎల్లకుల మల్లేష్, సతీష్, అసరి శ్రీను, నరేష్, రవి, చంద్ర మొగిలి, గురుమూర్తి, గడ్డం సమ్మయ్య, రాంకిషన్ పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గర్వించదగ్గ సంఘటన

- కూలి డబ్బులతో జాతీయ జెండాను ఆవిష్కరించిన దేశభక్తురాలు
- దీకొండ రాధమ్మ



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (జనంసాక్షి):** భర్త చివరి కోరిక మేర జాతీయ జెండాను ఎగిరేస్తూ దేశభక్తిని చాటుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని సీతానగరం గ్రామంలో చోటుచేసుకుంది, దేశం మనకేమిచ్చిందని నిస్సహాసాయ స్థితిలో ఉన్న నేటి యువతకు దేశభక్తి అంటే ఏంటిదని చెప్పడానికో నిదర్శనంఆమె చేసేదే కూలిపని చదివింది అంతంత మాత్రమే భర్త దీకొండ కృష్ణమూర్తి దేశభక్తుడు అతని చివరి శ్వాస వరకు ఆయన నిర్మించుకున్న జాతీయ జెండా గద్దెను అతను ఉన్నన్ని రోజులు దేశం మీద ఉన్న ప్రేమతో దేశభక్తిని చాటుకున్నాడు, అతను ఏడాదికితం అనారోగ్యంతో మరణిం చడంతో అతని భార్య అయిన రాధమ్మ తన భర్త కోరిక మేరకు తన కూలి డబ్బుల ను ఖర్చు చేసి జాతీయ జెండాను ఎగిరేసి తన భర్త మీద ఉన్న ప్రేమను దేశభక్తిగా చాటుకున్నరు, ఈ దేశం నాకేమిచ్చిందిలే అనుకునే దేశ ప్రజలకు దేశానికి మనమేమీస్తున్నాముదేశం మీద మనకెంత ప్రేమ ఉందని ఒక్కసారి ఆలోచిం చుకో ండిఆమె చూపించిన దేశభక్తి నేటి యువతకు ఆలోచింపదగీన ఘటన గణతం త్ర దినోత్సవం సందర్భంగా రాధమ్మను గ్రామస్తులు దేశభక్తులు అభినందించారు.







**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు15 (జనంసాక్షి):** డివిజన్ కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జెండావిష్క రణ చేయగా, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలు కుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా మార్కెట్ కార్య దర్శి జన్ను భాస్కర్ పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ వెంకన్న,ఏసీపీ కార్యాలయంలో ఏసిపి భీమ్ శర్మ, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వెంక టేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ శ్రీ, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సంధ్యారాణి, పోలీస్ స్టేష న్లో సీఐ వేణు, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ దూది పాల నరేందర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయలలో, కార్మిక విభాగాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయ కులు, పాల్గొన్నారు. డివిజన్ కేంద్రంలోని కోర్టు ఆవరణలో 79వగణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీసులు కవాత్ నిర్వహించారు. స్టేషన్ ఘన్పూర్ కోర్టు ఆవరణలో ఇన్చార్జి జడ్జి శశి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి జడ్జి శశి మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువత చెడువ్యసనాలకు దూరం గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మునిగాల రవీంద్ర, లైబ్రరీ సెక్రటరీ అమ్రోజు శ్రీనివాస్, కోశాధికారి సొలోమోను రాజ్,జాయింట్ సెక్రటరీ గుర్రంబాబురావు, స్పోర్ట్స్ సెక్రటరీ మారపాక ప్రలక్ష్మన్, న్యాయవాదులు ఉమారాణి, పనికర శ్రీశైలమ్, తాటికాయల అశోక్, గుర్రం అఖిల్, పాల్గొన్నారు.

# కుష్‌మహల్‌లో ఘనంగా స్వాతంత్రదినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఎగురవేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్
- అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాల





**వరంగల్ ప్రతినిధి, ఆగస్ట్ 15(జనంసాక్షి):** వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యా ర్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశా యి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృ ద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శి ంచారు. ఈ వేడుకల్లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వైసిపి శు భం, డిఆర్ ఓ విజయలక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికా రులు, సిబ్బంది స్వాతంత్ర సమరయోధులు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యా నిలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 15(జనంసాక్షి):** జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రగతి విద్యా నిలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ వీరమనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడంతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో రావడం జరిగింది. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు,చిన్నారులు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పలువురిని అబ్బురపరిచాయి, చూపరులను ఆకట్టు కున్నాయి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**బెల్లంపల్లి, ఆగష్టు 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఘనపూర్ గ్రామంలో శుక్రవారం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ లు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మొదటి విడత లక్షరుపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, ప్రతి పేదవాడికి గౌరవప్రదమైన నివాసం కల్పించడానికి మొదటి విడతలోనే ఇండ్లు మంజూరు చేసిందన్నారు. ప్రజల మనిషిగా ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలిచే ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషి, పట్టుదల, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో, నెన్నెల మండలంలో అభివృద్ధి సాగుతుందన్నారు. కాంగ్రెస్ పాలన అంటే పేదల సంక్షేమం అని మాట ఇస్తే పని చేసి చూపుతుందన్నారు. గత పదేళ్ల పాలనలో నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంత కాలం పేదల గుడిసెలు మెరుగుపరచడం గానీ, కొత్త ఇళ్లు మంజూరు గానీ చేయకుండా కాలక్షేపం చేశారన్నారు. పేదల సొంతింటి కల సంకల్పాన్ని నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు నెన్నెల మండల ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపెల రాజశేఖర్, నాయకులు గురునాదం మల్లగౌడ్, గన్న సతీష్, మెండే నర్సయ్య, పుర్ర తిరుపతి, కొమ్ము ఎల్లయ్య, కొమ్ము ప్రవీణ్, కొమ్ము ప్రశాంత్, కుమ్మరికుంట మహేష్, దాసరి ప్రవీణ్, అంగలి సతీష్, బుర్ర నవీన్, దుగుట కిరణ్, కొమ్ము బాపు, పుప్పాల గణేష్, రత్నం రాజ్ కుమార్, లింగంపల్లి రాజయ్య పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహనా

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** జాతీయ మత్తుపదార్థాల నిర్మూలన అవగాహన కార్యక్రమం లో భాగంగా శ్రీరాంపూర్ లోని విశ్వ శాంతి హై స్కూల్ లో శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్ తన సిబ్బందితో కలిసి అవగాహనా కార్యక్రమ నిర్వహించడం జరగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాల ని,నిషేధిత గంజాయి డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు.గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా రామగుం డం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు.ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యుల కు,స్నేహితులకు,బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో మేము డ్రగ్స్ తీసుకొము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం అని ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.




# సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో జిఎం శ్రీనివాస్ అధ్యక్షతన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల పోరాట ఫలమైన స్వాతంత్ర భారతదేశం 78వ వసంతాలు పూర్తి చేసుకొని 79వ ఏట అడుగిడుతున్న సందర్భంగా ప్రతి సింగరేణియుడు సింగరేణి అభివృద్ధికి పునరంకిత%శీ% అవుతూ తద్వారా తెలంగాణా రాష్ట ఆర్థికాభివృద్ధిలో, భారతదేశ ఆర్థికాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆకాంక్షిస్తున్నమన్నారు. మన దేశ పారిశ్రామిక ప్రగతిలో ముఖ్యంగా దక్షిణ భారతదేశానికి వెలుగు ఇవ్వడంలో ప్రతి సింగరేణియుడు భాగస్వాముడే అని, ఆర్థిక సంవత్సరం 2025-26కి గాను కంపనీ లక్ష్యం 72.00 మిలియన్ టన్నులు ఉండగా ఆగస్ట్ 13వ తేదీ వరకు 22.14 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాదించడం జరిగినది. శ్రీరాంపూర్ ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్యం 65.16 లక్షల టన్నులు ఉండగా తేది అగస్ట్13 తేది వరకు సాధించవలసిన ఉత్పత్తి లక్ష్యం 23.62 లక్షల టన్నులకు గాను 21.87 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధి0చి 93%తో ఉన్నామని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో సమిష్టి కృషితో నిర్ధేశించిన లక్ష్యాన్ని ఖచ్చితంగా సాధిస్తామని నాకు నమ్మకం ఉందని అన్నారు.శ్రీరాంపూర్ ఏరియా నుండి మధుసూదన్ రావు ఫోర్ మెన్ మెకానికల్ ఎస్ఆర్పీ గని శ్రీరాంపూర్ ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై ఈ రోజున కొత్తగూడెంలో మన సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం చేతుల మీదుగా సన్మానం పొందడం అభినందనీయం.అదేవిధంగా మన శ్రీరాంపూర్ నుండి 19 మంది ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై ఈరోజు సన్మానం పొందడం పట్ల వారిని అభినందిస్తున్నాని అన్నారు .వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఏరియా కంపెనీ అభివృద్ధికి అందరూ మరింత కృషి చేయాలని కోరుకుంటున్నాని .శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఉన్నత పాఠశా పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతూ ఉత్తమ విద్యార్థులుగా ఎన్నికైన వారిని ఈరోజు సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని,శిశు సంరక్షణ కేంద్రాన్ని,నస్పూర్ కాలనీలో సుమారు 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గోదావరి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించడం జరిగిందని,సింగరేణి సేవా సమితి ద్వారా 2024-25 సంవత్సరానికి గాను 619 మందికి వివిధ రకాల వృతి శిక్షణ కోర్సులను నేర్పించి వారిని వారి వారి కుటుంబాలకు ఆర్థికంగా చేదోడువాదోడుగా నిలబడేలా వారిని తీర్చిదిద్దడం జరిగిందని,అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా అత్యధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సుమారు 16 కోట్ల రూపాయలతో శ్రీరాంపూర్ ఏరియాలో గ్రావిటీ రాపిడ్ ఫిల్టర్ లను త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు.దీని ద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు మంచినీరు అందజేయడానికి వీలవుతుందని,గోదావరి ఇంటెక్ వెల్ నుండి గ్రౌండ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ వరకు నూతనంగా కొత్త పైప్ లైన్ 6 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని,ఒక కోటి రూపాయలతో మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను శ్రీరాంపూర్ ఏరియా లో నిర్మించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగింద ని,శ్రీరాంపూర్ ఏరియాలో ఓపెన్ జిమ్ను త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని, శ్రీరాంపూర్ ఏరియాలో మూడు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉద్యోగులకు స్వచ్ఛమైన నీటిని అందించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం శ్రీరాంపూర్ ఏరియాలో 54 హెక్టార్లు లో 1.20 లక్షల మొక్కలు నాటడం జరిగింది.50 వేల మొక్కలు ఉచిత0గా పంపిణి చేయడం జరిగిందని,చక్కని పారిశ్రామిక సంబంధాలు నెల కొలుపుకుని భాద్యత ఎరిగిన సింగరేణి ఉద్యోగుల, కార్మిక సంఘం నాయకుల సహకారంతో పరస్పర చర్చల ద్వారా అనేక సమస్యల పై అవగాహనతో ఎన్నో సమస్యలను పరిష్కరించుకుని ముందుకు సాగడం జరుగుతుందని,ఈ శుభసందర్భంగా మరొక్కసారి ఉత్తమ ఉద్యోగులుగా ఉత్తమ విద్యార్థులుగా ఎంపికైన వారికి వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక అభినంధనలు తెలుపుతూ వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు అందరూ కూడా సంస్థ యొక్క పురోగతిలో పాలుపంచుకోవాలని కోరుతున్నామని తెలిపారు.



# రెపరెప లాడిన మువ్వన్నెల జెండాలి

- గనంగా 79 స్వాతంత్ర దినొచ్చవ వేడుకలు



**భీమిని,ఆగస్టు15 (జనంసాక్షి):** భీమిని మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినొచ్చవ వేడుకలను గనంగా నిర్వహించారు.ఆయా గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతాలపన చేశారు.మండలకేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ బికర్నదాస్ ఎంపీడీఓ కార్యాలయంలో గంగ మోహన్ ఎంపీడీఓ పోలీసుస్టేషన్ లో ఎస్ ఐ విజయకుమార్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో వైద్యాధికారి అనిల్ కుమార్ వ్యవసాయ కార్యాలయం లో ఏవో యమునా దుర్గ జిల్లాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి వ్యవసాయాహకార సంఘంలో సీఈవో రాజేశ్వర్ రావు గ్రంథాలయంలో లైబ్రేరియన్ రామారావు ఐకెపి కార్యాలయంలో ఏ పీఎం బ్రమయ్య గ్రామపంచాయతిలో కార్యదర్శి సత్యనారాయణ రాజు త్రివర్ణపథకాలను ఎగురవేశారు అంతరం పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులు స్వీట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశం సీనియర్ అసిస్టెంట్ కొండయ్య జిరంజీవి డిటి గోవర్ధన్ తిరుమల శ్రీదేవి శ్రీనివాస్ రవీందర్ వినోద్ ప్రవీణ్ సత్యప్రసాద్ నాయకులు సంగార్సు రవీందర్ రావు పోతరాజుల బ్రహ్మయ్య రవీందర్ చారి అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఫలాలు పేదలకు అందిస్తున్న కాంగ్రెస్ సర్కార్

- ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**లక్షెట్టిపేట ఆగస్టు 15 (జనంసాక్షి):** స్వాతంత్ర్య ఫలాలు పేదలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ పాలన కొనసాగుతుందని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని ఇటిక్యాల స్టేజీ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎంతో మంది అమరవీరుల త్యాగల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని అన్నారు. ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం రక్షించుకోవడానికి నిరంతరం కృషి చేయాలనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు, ప్రధాన కార్యదర్శి, అల్లంపల్లి రమేష్, భైరం లింగన్న, అడ్లూరి శివకుమార్, తొగరు కాంతయ్య, దొంత నర్సయ్య, మాజీ ఎంపీటీసీ గోల్కొండ సత్తయ్య, మాజీ కౌన్సిలర్ సురేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ తొగరు గంగారాం, నిమ్మ రత్నాకర్, కట్ల చెంద్రయ్య, దుంపటి కుమారస్వామి, ఎనగందుల లక్ష్మణ్, సప్ప రవి, కొల పురుషోత్తం, పెట్టెం స్వామి, పెండెం అశోక్, దామెర మణి, నీరటి మొగిలి, ఏసన్న, సలాది రాకేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట ఉత్తమ ఉద్యోగిగా సరోజ



**లక్షెట్టిపేట ఆగస్టు 15 (జనంసాక్షి):** లక్కెట్టిపేట ఎంపీడీవో సరోజ ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా జిల్లా కంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్రావు, కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు స్వీకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభకనబరిచినందుకు ప్రభుత్వం అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని లక్షెట్టిపేట ఎంపీడీవో సరోజ తెలిపారు.

## శోభాయమానంగా వరలక్ష్మి వ్రతం పూజలు

- వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి, ఆగస్టు 15 (జనంసాక్షి):** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర వ్రతంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. అలంకరించిన మంగల వేదికపై, పువ్వులు, దీపాలతో శోభాయమానమైన వరలక్ష్మీ అమ్మవారి విగ్రహం ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. మహిళలు చీరలు, శోభాయమానమైన ఆభరణాలు ధరించి, ఉత్సాహంగా వ్రతంలో పాల్గొన్నారు. పూజారి మంత్రోచ్చారణ మధ్య కుంకుమార్చనలు, పసుపు, అక్షతలతో అమ్మవారిని పూజించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం కుటుంబ సుఖశాంతులు, ఐశ్వర్యం కోసం చేసే పవిత్ర ఆచారం. మా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి కలగాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మన సాంప్రదాయాల పరిరక్షణతో పాటు, సమాజంలోని స్త్రీల శక్తి, ఐక్యత ప్రతిబింబించే వ్రతం ఇది. అందరూ శాంతి, సౌభాగ్యాలతో జీవించాలనే ఆకాంక్షతో పూజలు చేస్తున్నామని పేర్కొన్నారు. వ్రతం అనంతరం మహిళలకు తాంబూలాలు, ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ మహిళ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా ఇంటర్ విద్యార్థి మృతి

**పెద్దవంగర ఆగష్టు 15(జనంసాక్షి):** అనుమానస్పదంగా ఓ ఇంటర్ విద్యార్థి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఉప్పరగూడెం లో శుక్రవారం రాత్రి జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన గద్దల కొమరయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు వివాహమైన కూతుళ్లు ఉన్నారు. మూగ జీవాలను కాసుకుంటూ, కూలీ పనులు చేసుకుంటూ కూతుళ్ళ వివాహం చేసి, జీవిస్తున్నారు. కొమురయ్య రెండో కూతురు గద్దల శారద, శ్రీనులకు కుమారుడు గద్దల బన్నీ సంతానం. బన్నీకి ఒక సంవత్సరం వయసులో ఆయన తల్లిదండ్రులు ఇద్దరు అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటినుంచి ఆయనను తాత కొమురయ్య పెంచి పోషిస్తూ పదవ తరగతి వరకు చదివించాడు. గద్దల బన్నీ(17) ప్రస్తుతం తన పెద్దమ్మ స్వగ్రామం నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బోనాల పండుగకు సెలవులు రావడంతో తాతయ్య స్వగ్రామం ఉప్పరగూడెంకి వచ్చాడు. శుక్రవారం అమ్మమ్మ కూలీ పనులకు, తాత గొర్లను కాయడానికి వెళ్లారు. ఇంటి వద్ద ఎవరూ లేని సమ యంలో అనుమానాస్పదంగా ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని తాత కొము రయ్య గొర్లను మేపుకొని తిరిగి ఇంటికి వచ్చాడు. గది తలుపు తీసేసరికి బన్నీ ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. దీంతో గట్టిగా కేకలు వేయడంతో చుట్టు పక్క వారు వచ్చారు.



కుటుంబ సభ్యులు విలపించడంతో పలువురు కంటతడి పెట్టారు. ఎస్సై క్రాంతి కిరణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించామని ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి మృతికి గల కారణాలు వెల్లడిస్తామని ఎస్సై తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతత్ర్య దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల ఆగస్టు 15 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ టేకుమట్ల ప్రధాన చౌరస్తాలో 79వ స్వతంత్ర దినోత్సవంలి సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ..వారి ఆశయ సాధనం కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తిరంగ పతాకం కేవలం ఒక జెండా కాదు, అది మన స్వాతంత్ర్యం, గౌరవం, త్యాగం, జాతీయ ఐక్యతకు ప్రతీక. మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, మనం కూడా దేశాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. యువతలో దేశభక్తి, సేవాస్ఫూర్తి నింపడం భవిష్యత్ భారత నిర్మాణానికి ముఖ్యమైన దశ" అని అన్నారు. దేశాన్ని బలపరచే ప్రతి కార్యక్రమంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ముందుండాలని ఆమె పిలుపుని చ్చారు. ..అదేవిదంగా విదేశీ వస్తువులు వద్దు అని స్వదేశీ వస్తువులు మాత్రమే వాడాలని స్థానికంగా తయారైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని తెలి పారు. నేటి



బాలలే రేపటి పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలం మాజీ మాజీ అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్ , బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కూరే సురేందర్ రెడ్డి , బట్టల మొగిలి , జిల్లా కౌన్సిల్ మెంబర్ నాంసాని రమేష్ , మాజీ బీజేవైఎం మండల అధ్యక్షుడు పంజాల కుమార్ గౌడ్ బీజేవైఎం మండల నాయకులు దుగ్యాల మధుకర్ రావు, చిలుక మహేందర్, చాటగొల్ల తిరుపతి చిట్యాల విజయ్, మంద వెంకటేష్, బొడ్డు రాజేందర్, వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని జఫర్ ఘడ్ మండలం వడ్డెగూడెంకు చెందిన తటికాయల భాస్కర్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపు రం ఇమ్మానియేల్ రాజ్ శుక్రవారం రోజు తాటికాయల భాస్కర్ నివాసానికి వెళ్లి భాస్కర్ ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. బాధితుడికి తీవ్ర స్థాయిలో కరెంట్ షాక్ తగలడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతుకున్నవారికి ఆర్థికసహాయా న్ని అందజేసి వారి పిల్లల చదువులకి అన్ని విధాలుగా అండగా ఉంటామని సింగపురం ఇమ్మానియేల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక ,జిల్లాఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపు రం నాగయ్య,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రేడపాక రాజ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు నీలం రాజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు చింత



జ్యోత్స్న, మండల ప్రధాన కార్యదర్శి నారగొని పద్మ, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సింగపు రం దయాకర్ ,మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్, సీనియర్ నాయకులు సాల్మాన్, తాటికాయాల యాకయ్య, సుమలత , తాటికొండ సంపత్ ,యువ నాయకులు ముక్తఅలి,నిలం శేఖర్, ఏజాజ్, అఖిల్, రమేష్, తటికా యాల కిరణ పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేసిన ఎంపీడీవో

**చెన్నారావుపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** చెన్నారావుపేట మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి శుక్రవారం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, షాబాజ్, టైపిస్టు రజిత, ఏపీఓ అరుణ, ఈసీ కిషోర్ కుమార్, పాల్గొన్నారు.



## ఉత్తమ ఎంపీఓగా మోడెం శ్రీధర్‌గౌడ్



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు15 (జనంసాక్షి):** పంచాయతీరాజ్ విభాగంలో మండల పంచాయతీ అధికారిగా మోడం శ్రీధర్ గౌడ్ అందించిన ఉత్తమ సేవల గాను 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం వరంగల్ లోని ఖిలా వరంగల్ కుష్మహల్ లో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో దుగ్గొండి ఎంపీవో గా పనిచేస్తున్న శ్రీధర్ గౌడ్ మండల పంచాయతీ అధికారిగా మండలంలోని గ్రామపంచాయతీలో పూర్తి స్థాయిలో అందించిన సేవల గాను, ఇంటి పన్నుల వసూళ్లు, గ్రామాల అభివృద్ధి, పారిశుధ్య నివారణ, ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరు వంటివి విభాగాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. శ్రీధర్ గౌడ్ మండలంలో ఉత్తమ అధికారిగా సేవలందిస్తూ ప్రజలందరికీ కలిసిమెలిసి అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ మండల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఆయన అందించిన సేవలకు గాను ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల అధికారులు ప్రజాప్రతినిధులు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రశంసా పత్రాన్ని పొందడం సంతోషంగా ఉందని తన బాధ్యత మరింత పెరిగిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- 20 న మంథనికి మంద కృష్ణ మాదిగ
- అధిక సంఖ్యలో తరలి రావాలి



**మల్హర్,ఆగష్టు 15(జనంసాక్షి):** వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ దుమ్ము వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ అధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కొయ్యూరు,వల్లెంకుంట గ్రామాల్లో వికలాంగులు, వృద్ధులు,వితంతు మహిళలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు రూ 6 వేలు, వృద్ధులు,వితంతువులకు రూ నాలుగు వేలు,కండరాల క్షీణత బాధితులకు రూ 15 వేలు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే ప్రదాన డిమాండ్ తో ఈ నెల 20 న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,మంద కృష్ణ మాదిగ మంథని నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న వికలాంగులు,వృద్ధులు, వితంతువులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని సమ్మయ్య, శనిగరం నరేష్, రవి, సారక్క పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, ఆగస్టు 15( జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన గాజర్ల రాజు తండ్రి గాజర్ల రఘుపతి ప్రధమ సంవత్సరికం కార్యక్రమానికి హాజరై రఘుపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలు సాని లక్ష్మినరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, పెంచల రవీందర్, తోట మానస శ్రీనివాస్, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, నాయకులు దాసరి రవి, పల్లె బోయిన సదయ్య, ఈడబోయిన సంతోష్, శ్రవణ్, సాయి, హాఫీస్, సాయిరాం పాల్గొన్నారు.

# మూడు రంగుల జెండా రెపరెపలు..

వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వాడవాడన మూడు రంగుల జాతీయ జెండా రెపరెపలాడింది. జిల్లా కలెక్టరేట్, ఇతర విభాగాల్లో అధికారులు జెండావిష్కరణ గావించారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**జనంసాక్షి, విలేకరులు**


వరంగల్ జిల్లా పరిషత్‌లో జెండావిష్కరణ చేస్తున్న కలెక్టర్


వరంగల్ కలెక్టరేట్‌లో జెండావిష్కరణ చేస్తున్న కలెక్టర్


భీమదేవరపల్లిలో జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ రాజేశ్


మహదేవాపూర్‌లో జెండావిష్కరణ


నల్లబెల్లిలో జెండావందనం చేస్తున్న తహసీల్దార్


బచ్చన్నపేటలో జెండావిష్కరణ


గంగారం మండల కేంద్రంలో..


పరకాలలో జెండావిష్కరణ చేసి నినాదాలు ఇస్తున్న ఎమ్మెల్యే రేవూరి


భూపాలపల్లిలో ఎస్పీ కార్యాలయంలో..


గణపురంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ


పాలకుర్తిలో జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


కొత్తగూడ మండల కేంద్రంలో..


చెన్నారావుపేటలో జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ మహమ్మద్ అబిద్ అలీ


మల్లూర్ తాడిచర్ల హనుమాన్ సెంటర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో...


పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో..


నడికుడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


చెన్నారావుపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో..

# రాంపురం పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

**మరిపెడ ఆగస్టు 15 (జనంసాక్షి) :** ఎంపీపీ ఎస్ రాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం వెంకన్న తాను పనిచేస్తున్న పాఠశాల కోసం వారి యొక్క నేస్తం మిత్రులు, వాకర్స్ మిత్రులు , ఫ్యామిలీ ఫ్రెండ్స్ మిత్రులు మరియు ఇంకా కొంతమంది దగ్గరి మిత్రుల నుండి సేకరించిన రూపాయలు 9000/- లతో ఆహుజ కంపెనీ సౌండ్ సిస్టంను తీసుకొని రాంపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శశిధర్ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కనకం గణేష్, శ్రీధర్, కిన్నెర శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు బందు పరశు రాములు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ జెండాను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పరకాల, ఆగస్టు 15 (జనం సాక్షి):** పరకాల మండలం నాగారం గ్రామంలో శుక్రవారం రోజున జరిగిన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అవమానించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కురిమిళ్ళ కిరణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామ కార్యదర్శి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం భారతీయ జనతా పార్టీ కి చెందిన జండా గద్దె పై కొంతమంది వ్యక్తులు జెండా ఎగరవేశారనే సమాచారంతో వెళ్లి చూడగా గ్రామానికి చెందిన వ్యక్తులు గుండెబోయిన నర్సయ్య, కట్ట గాని రాజయ్య, చిట్టి రెడ్డి మహేందర్ రెడ్డి, వంగ బిక్షపతి, అడికల సురేష్ లు ఎగరవేసి ఉన్న జెండాను విరగొట్టి, ధ్వంసం చేసి అవమానకర రీతిలో దుర్భాషలాడుతూ జాతీయ జెండాను అవమానించారని తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## భద్రకాళి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన మేయర్

**శ్రావణ మాసం సందర్భం గా ఓడి బియ్యం సమర్పణ....**



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 15 (జనంసాక్షి):** శ్రావణ శుక్రవారం ను పురస్కరించుకొని నగర మేయర్ గుండు సుధారాణి భద్రకాళి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న మేయర్ కు అర్చకులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సుల కోసం ఓడి బియ్యం సమర్పించడం జరిగిందని శ్రావణ మాసం సందర్భం గా అమ్మవారి ఆశీస్సుల కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరుగుతుందని భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో నగర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించడం జరిగిందని మేయర్ తెలిపారు.

## శ్రీను బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకుల కృతజ్ఞతలు



**మహదేవపూర్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ను. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్, మాజీ ఉప సర్పంచ్ మోతే సాంబయ్య, కాటారం మండలంలో మర్యాదపూర్వకంగా కలిసి 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


నస్పూర్‌లో జెండావిష్కరణ చేస్తున్న డీసీసీ అధ్యక్షురాలు


సారంగాపూర్ వింధ్య స్కూల్‌లో వేశధారణలో చిన్నారులు


నిర్మల్‌లో విద్యార్థినికి బహుమతి ఇస్తున్న కలెక్టర్


నిర్మల్‌లో స్వాతంత్ర్య సమరయోధులకు నమస్కరిస్తున్న కలెక్టర్


నేరడిగొండలో జెండావిష్కరణ


ఖానాపూర్‌లో..


నస్పూర్‌లో..


మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జెఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కాలేజీలో జెండావిష్కరణ చేస్తున్న ప్రిన్సిపాల్

## షుగర్ టెస్ట్ కాంప్ విజయవంతం

**నిర్మల్ పట్టణం ఆగష్టు 15 (జనం సాక్షి) :** 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్మల్ పట్టణం లోని మయూరి హెూటల్ ముందర నిర్వహించిన ఫ్రీ షుగర్ టెస్ట్ క్యాంపులో దాదాపు 300 మందికి పైగా షుగర్ టెస్ట్ చేయించుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో హమారా సహారా యూత్ అండ్ వెల్ఫేర్ సొసైటీ స్థాపకులు ఇర్షన్ మాట్లాడుతూ షుగర్ నిర్ధారణ చేయించుకొని షుగర్ రోహిత మందులు వాడితే షుగర్ పై విజయం సాధించవచ్చు అన్నారు ఈ కార్యక్రమం లో హమారా సహారా యూత్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఇక్రం సాదిక్ అలీ జుబైర్ అల్మాస్ జోహెబ్ అజర్ మహేబూబ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు మిన్హాజ్ నవీద్ డా.అబ్రార్ సుబ్రహ్మణ్యం రాజు రవి అజీమ్ కిఫాయత్ మొహసిన్ తహితార్లు పాల్గున్నారు.

# ఉత్తమ అధికారులకు ప్రశంస

విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కలెక్టర్ల, ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కలెక్టర్లు, ఉన్నతాధికారులు కొనియాడారు.

జనంసాక్షి-విలేకరులు


చెన్నారావుపేటలో ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఆశాజ్యోతి సమాఖ్యబాధ్యులు


చెన్నారావుపేట మండలానికి చెందిన పాపయ్యపేట జీపీ సెక్రెటరీకి ఉత్తమ అవార్డు


ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న మహదేవపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి సుస్మిత


ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి


ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ వేణు



కొత్తగూడ : ఏజెన్సీ మండల అధికారులకు ప్రశంస



కొత్తగూడ : ఏజెన్సీ మండల అధికారులకు ప్రశంస


ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న స్టేషన్ ఘన్‌పూర్ ఏఎంసీ కార్యదర్శి జన్ను భాస్కర్


మంచిర్యాలలో ప్రశంసాపత్రాలను అందుకుంటున్న అధికారులు


మంచిర్యాలలో ప్రశంసాపత్రాలను అందుకుంటున్న అధికారులు


ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న గూడూరు కళాకారుడు రవీందర్‌గౌడ్



ఖానాపురం మండలం పాకాల మైసమ్మ తల్లి, రామక్కతల్లి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి పాకాల మత్తడి వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలు రవీందర్ రావు పసుపు కుంకుమ పూజలు నిర్వహించారు.

**నర్సంపేట, (జనంసాక్షి) :**



## అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లవంటివి

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

జనగామ ప్రతినిధి, ఆగష్టు 15(జనంసాక్షి): ప్రజా ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ధర్మకంచ స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్,ఆర్డీవో గోపిరామ్ తదితరులు స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి.. ముఖ్య అతిథి జాతీయ జెండా ని ఆవిష్కరించారు. అందరూ జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించారు. అనంతరం..వివిధ శాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును... అలాగే సాధించిన ప్రగతి ని ముఖ్య అతిథి తన సందేశం ద్వారా ప్రజలకు తెలియజేసారు. సందేశం అనంతరం.... లింగాల ఘనపూర్, చౌడారం, ఘనపూర్ కేజీవీబీ విద్యార్థులు, సెయింట్ పాల్ పాఠశాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఘనపూర్ జెడ్పిస్, జనగామ ప్రభుత్వ హై స్కూల్ యోగాసనలు, యర్రగొల్లపహాడ్ ఎంపీహెస్ విద్యార్థుల కరాటే విన్యాసాలు అందరిని అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల తరువాత.. 377 %ూాం+% లకు 40.30 కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలు, స్త్రీ నిధి రుణాల కింద 43 సంఘాలకు 5.73 కోట్ల రుణాలను, ఉత్తమ ఉద్యోగులకు ముఖ్య అతిధి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాల ప్రధానం జరిగింది. మన జిల్లా మన నీరు కార్యక్రమం లో భాగస్వామ్యం అయి లక్ష్యాన్ని చేరుకున్న అధికారులకు అలాగే

గత సంవత్సరం పదవ తరగతి పరీక్ష లలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల క్రీడా పోటిల్లో గెలుపొందిన వారికీ కూడా బహుమతులను అందచేశారు. చివరగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లని తిలకించారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో గోపిరం, వివిధ శాఖ చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది,విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు